12.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/11/2024 7:45 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం అక్టోబర్ 12 2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం –
శరదృతువుఆశ్వయుజ మాసం – శుక్ల పక్షం
తిథి: దశమివారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం: శ్రవణందుర్ముహూర్తము:ఉ6.00 – 7.36
అమృతకాలం:ఉ.7.30 – 8.30
రాహుకాలం:ఉ09.30 – 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 – 3.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 39 వైఎస్ఆర్/కడప శనివారం 12 అక్టోబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 39 YSR/KADAPA Saturday, 12 October 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# యుద్ధానికి కాదు.. దౌత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

## అంతర్జాతీయ ఉద్రిక్తతలపై మోదీ వ్యాఖ్యలు



ఇంటర్నెట్ డెస్క్ అక్టోబర్ 11. (తరణం బ్యూరో) : ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని మోదీ పేర్కొన్నారు.లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు.'నేను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చాను. ఇది యుద్ధాల యుగం కాదు. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ (వర్ధమాన దేశాల) దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రపంచ శాంతిభద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన సవాలుగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలసికట్టుగా పనిచేయాలి. అదేవిధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను అందరూ గౌరవించాలి. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలి. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలి' అని మోదీ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి చట్టాలకు లోబడి సముద్ర కార్యకలాపాలు జరగాలి యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ ది సీ(యూఎన్‌సీఎల్ఓఎస్)కు లోబడి సముద్ర కార్యకలాపాలను నిర్వహించాలని తాము విశ్వసిస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. నావిగేషన్, ఎయిర్‌స్పేస్ స్వేచ్ఛను నిర్ధరించడం అవసరమన్నారు. దక్షిణ చైనా సముద్రతీరంలో శాంతిభద్రతలను, ఇండో– పసిఫిక్ ప్రాంతాల ప్రయోజనాలను కాపాడాలని ఈసందర్భంగా మోదీ కోరారు. అనంతరం ఇటీవల వియత్నాంలో యాగి తుపాను కారణంగా మరణించినవారికి మోదీ సంతాపం తెలిపారు.




# విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం

## భట్టి విక్రమార్క



లక్ష్మీపురం: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. "ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుంది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# పంట పండని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుది:

## లోకేశ్



మంగళగిరి: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)పంట పండని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు."టీసీఎస్‌ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి.. విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం. చిన్న పరిశ్రమలనూ ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు. రోజుకు 70 కార్ల సర్వీస్ చేసేలా ఆధునిక వసతులతో ఇక్కడ కియా షోరూమ్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో మంత్రులు మండిపల్లి రామ్‌ప్రసాద్, పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్లులు తగ్గిస్తానంటూ ట్రంప్ హామీ

## కేజ్రీవాల్ పోస్టు వైరల్



దిల్లీ: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తానంటూ డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు.దీనిపై ఆప్ అధినేత, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల స్పందించారు. ట్రంప్ పోస్టును రీట్వీట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి."అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత 12 నెలల్లో ఇంధన, కరెంట్ బిల్లులు సగానికి తగ్గిస్తాను. మన విద్యుత్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసేలా చర్యలు తీసుకుంటాం. దీంతో ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఈ చర్యల వల్ల అమెరికా మరీ ముఖ్యంగా మిచిగాన్‌లో వ్యాపార అవకాశాలు పెరుగుతాయి" అని 'ఎక్స్' ట్రంప్ వేదికగా ప్రకటించారు. దీనిపై కేజ్రీవాల్‌స్పందించారు. "విద్యుత్ బిల్లులు సగానికి తగ్గిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఉచిత తాయిలాలు అమెరికా దాకా వెళ్లాయి" అని పేర్కొన్నారు. దేశ రాజధానిలో ఆప్ ప్రభుత్వం ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేస్తోంది. అలాగే ఎన్నికల సమయంలో పలు పార్టీలు కూడా ఈ తరహా ప్రకటనలు చేయగా.. ఈ హామీల ప్రభావం గెలుపుపై చూపిన సందర్భాలున్నాయి. ఇక ఇటీవల అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తే.. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను మోదీ తరఫున ప్రచారం చేస్తానని వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంటే ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అని ప్రజలకు అర్థమైందన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. ఇప్పుడు ఆప్ ప్రభుత్వం అందిస్తోన్న ఉచితాలు నిలిపివేస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేజ్రీవాల్ ఉచితాలు ప్రకటిస్తున్నారని కేజ్రీవాల్ విధానాలను భాజపా పలుమార్లు ఎత్తిచూపింది. అయితే, పేదల సంక్షేమం కోసమే తాను వాటిని అమలు చేస్తున్నానంటూ కేజ్రీవాల్ సమర్థించుకోవడమూ తెలిసిందే.

# పాలనలో వేగం పెంచేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు




అమరావతి: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)పాలనలో వేగం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను విభజించి పరిష్కారంపై ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది.మొత్తంగా 49 అంశాల్లో ఆర్థికేతర సమస్యలను అధికారులు గుర్తించారు. ఆర్థిక పురోగతిలో భాగంగా 24 పాలసీలు రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రాభివృద్ధి, విజన్ డాక్యుమెంట్లు, గ్రోత్ పాలసీలో భాగంగా విధాన పత్రాల రూపకల్పన చేయనుంది. ఈ మేరకు ఆర్థికేతర అంశాల పరిష్కారం, పాలసీల రూపకల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 30లోగా తీసుకున్న చర్యలు, పాలసీల రూపకల్పన వివరాలను సమర్పించాలని సీఎస్ ఆదేశించారు. వచ్చే కేబినెట్ భేటీలో ఆర్థికేతర అంశాల పరిష్కారం, విధానాల రూపకల్పనపై చర్చ ఉంటుందని సీఎస్ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

# హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు

## కిషన్‌రెడ్డి



హైదరాబాద్: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)అర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. పదేళ్ల భాజపా పాలనలో భారతదేశం అంతర్జాతీయంగా బలపడుతోందన్నారు.కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని.. 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు."మూసీ పరివాహక ప్రాంతాల్లో ధనవంతులు ఎవరూ లేరు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందు వాళ్లతో చర్చించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం.. అ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది? కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారు?" అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

12.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/11/2024 7:45 PM Page 2



# విశాఖ నుంచి విజయవాడకు కొత్త విమాన సర్వీసులు



(విశాఖపట్నం.అక్టోబర్11,తరణం ప్రతినిధి)ఈనెల 27 నుంచి విశాఖ-విజయవాడ-విశాఖకు రెండు కొత్త విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమాన సంస్థ ప్రారంభించనుంది. 29న విజయవాడ నుంచి విశాఖకు ఇదే సంస్థ మరో సర్వీస్ ప్రారంభించనుంది. ఇందులో ఓ సర్వీసు వారం రోజులు అందుబాటులో ఉంటుంది. ఇది విజయవాడ నుంచి విశాఖకు ఉదయం 10:35 గంటలకు వచ్చి తిరిగి మధ్యాహ్నం బయలుదేరుతుంది.

# ఐఏఎస్ ఆమ్రపాలికి ఊహించని షాక్ ఇచ్చిన కేంద్రం




కడప అక్టోబర్ 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) ఏపీ క్యాడర్ ఐఏఎస్ అధికారులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోనే తమను కొనసాగించాలని 11 మంది ఐఏఎస్ లు కేంద్రానికి విజ్ఞప్తి చేయగా.. కేంద్రం వారి విజ్ఞప్తిని తోసిపుచ్చింది. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం రెండు రాష్ట్రాల సీఎస్ లకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు సంబంధించిన రాష్ట్ర విభజన అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో ప్రధానంగా ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు సంబంధించి విభజన అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంది కేంద్రం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన 11 మంది ఐఏఎస్, ఐపీఎస్ లు.. విభజన నాటి నుంచి కూడా తెలంగాణలోనే పని చేస్తున్నారు. తమను తెలంగాణకే కేటాయించాలని ఆ అధికారులు కేంద్రానికి ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేశారు. అయితే, వారి విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది. తెలంగాణలో పని చేస్తున్న ఏపీ క్యాడర్ అధికారులు మొత్తం 11మంది వెంటనే ఆంధ్రప్రదేశ్ లో రిపోర్ట్ చేయాలని కేంద్రం ఆదేశించింది. ఆ మేరకు ఆయా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్రం లేఖ రాసింది. తమను తెలంగాణలోనే కొనసాగించాలంటూ కేంద్రానికి రిక్వెస్ట్ పెట్టుకున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో కొందరు చాలా కీలకమైన పోస్టుల్లో కొందరు ఉన్నారు. ఆమ్రపాలి, రొనాల్డ్ రోస్, వాణి ప్రసాద్, ప్రశాంత్.. వీరంతా తెలంగాణ ప్రభుత్వంలో చాలా కీ పోస్టుల్లో ఉన్నారు. ఆమ్రపాలి జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఉన్నారు. రొనాల్డ్ రోస్ విద్యుత్ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఇక ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష కీ పోస్టుల్లో పని చేస్తున్నారు. వీరంతా ఏపీ కేడర్ కు చెందిన వారే అయినా.. చాలా రోజులుగా తెలంగాణలోనే పని చేస్తున్నారు. వీరంతా వెంటనే ఏపీలో రిపోర్టు చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

# మహమ్మదాపురం గ్రామంలోని దొడ్ల శంకరమ్మ బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, అక్టోబర్ 11(తరణం బ్యూరో )ఎంతో పేరు ప్రఖ్యాతలు గల మహమ్మదాపురం బీసీ బాలుర వసతి గృహాన్ని మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. పొదలకూరు మండలం మహమదాపురం దొడ్ల శంకరమ్మ బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. దాతలు దొడ్ల కుటుంబ సభ్యులు సొంత నిధులతో ఇంత పెద్ద పాఠశాలను ఈ గ్రామంలో నిర్మించడం జిల్లాకే గర్వకారణంగా ఆయన కొనియాడారు. ప్రభుత్వం పరంగా అవసరమైన నిధులను సమకూర్చి ఈ విద్యా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. బీసీ బాలపర వసతి గృహం ఆవరణలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం, సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా సంస్థలను అన్నింటినీ కలిపి అన్ని వసతులతో మోడల్ విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ల్యాబ్స్, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక వసతుల ను కల్పించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. గ్రామస్తులందరూ కూడా ఈ గొప్ప కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత బీసీ బాలల వసతి గృహంలో నిర్మించిన నూతన భవన నిర్మాణాలను దాత దొడ్ల శేషారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఇన్చార్జి హెచ్ఎం సునీత, విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# విశాఖ హనీ ట్రాప్ కేసు

## వెలుగులోకి జాయ్ జెమీమా మోసాలు..

కడప అక్టోబర్ 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) విశాఖ హనీ ట్రాప్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకివస్తున్నాయి. నిందితురాలు జాయ్ జెమీమా పోలీసులకు ఝలక్ ఇచ్చినట్లు గుర్తించారు. 10 నెలల కిందటేఓవ్యాపారవేత్తను హనీ ట్రాప్ చేసి కేసు పెట్టించింది జాయ్ జెమీమా. ఆ టైమ్ లో జెమీమా మోసాలను గుర్తించలేకపోయారు పోలీసులు. జెమీమా ఫిర్యాదుతో అనేకమంది అమాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లుగా గుర్తించారు పోలీసులు. వరుసగా ఫిర్యాదులు రావడంతో జెమీమా మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అనేకమంది వ్యాపారవేత్తలను మోసగించిన కిలేడీ...హనీ ట్రాప్ కేసులో విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. ఈ కేసులో తవ్వే కొద్దీ నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. జాయ్ జెమీమా మోసాలు బయటపడుతున్నాయి. పెళ్లైన యువకులనే కాకుండా అనేకమంది వ్యాపారవేత్తలను సైతం జెమీమా మోసగించినట్లు పోలీసులు గుర్తించారు. పది నెలల క్రితమే కాఫీ షాప్ కు సంబంధించిన ఒక వ్యాపారవేత్తను ట్రాప్ చేసింది. అతడి కాఫీ షాప్ కి వెళ్లిన జెమీమా.. తనను తాను డిజిటల్ క్రియేటర్ గా పరిచయం చేసుకుంది. కాఫీ షాప్ కు డిజిటల్ మార్కెటింగ్ చేస్తామంటూ అతడితో పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ప్రేమగా ఉంటున్నట్లు నటించింది. ఆ తర్వాత అతడిని బెదిరించి డబ్బులు వసూలు చేయడంతో పాటు అతడిని వేధించడం మొదలు పెట్టింది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి... ఫొటోలు చూపించి బ్లాక్ మెయిల్..తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అందుకు ఆయన నిరాకరించడంతో.. తన దగ్గరున్న ఫొటోలతో చూపి అతడిని బెదిరించింది. అంతేకాదు అతడిపై కేసు కూడా నమోదు చేయించింది. పోలీసులు విచారణ చేస్తున్నా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. కమిషనర్ ను కూడా సంప్రదించింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ పోలీసులకు సైతం ఝలక్ ఇచ్చింది. జెమీమాపై వరుసగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు అలర్ట్..జెమీమా




ఒత్తిడితో మరో దారి లేక పోలీసులు కాఫీ షాప్ కు చెందిన వ్యాపారవేత్తపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకు మరో వ్యక్తిని ట్రాప్ చేసింది జెమీమా. ఎన్.ఆర్.ఐ ని బెదిరించి డబ్బులు వసూలు చేసింది. దాంతో బాధితుడు భీమిలి పోలీసులకు జెమీమాపై ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కంచరపాలెంలో మరో వ్యక్తి కూడా జెమీమాపై ఫిర్యాదు చేశాడు. ఇలా వరుసగా కంప్లైంట్లు రావడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. జెమీమాపై ఫోకస్ పెట్టారు. వారి విచారణలో జెమీమా మోసాలు బయటపడ్డాయి. హనీ ట్రాప్ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ముగ్గురు బాధితులు వెలుగులోకి వచ్చారు. దీనిపై లోతైన విచారణ జరుపుతున్నారు పోలీసులు. ఇంకా జెమీమా ముఠాలో ఎవరెవరు ఉన్నారు అనే దానిపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి జెమీమాను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ కు తరలించారు. మిగిలిన వారి గురించి పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు. వారి పాత్ర గురించి ఆరా తీస్తున్నారు. వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని సీపీ వెల్లడించారు. జెమీమా బాధితులు.. ఒక్క విశాఖలోనే కాదు.. ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు

# రతన్ టాటా మృతి కి ప్రముఖ నేతలు నివాళి

## ప్రముఖ నేతలు నివాళి

మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా మృతి కి ప్రముఖ నాయకులు ఘన నివాళులు అర్పించారు. గురువారం స్థానిక శ్రీ కృష్ణ కళ్యాణ మండపం మినర్వ కాఫీ షాప్ వద్ద రతన్ టాటా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. మానవియ కోణం లో సమాజ హితం కోసం అన్ని వర్గాలకు అపన్న హస్తం అందించిన వ్యక్తి రతన్ టాటా అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి యువత ముందుండాలని పిలుపు నిచ్చారు. భారత ప్రభుత్వం టాటా సేవలను గుర్తించి పద్మ భూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలతో సన్మానించిందన్నారు. ఆయన తన సంపాదన లో 60 శాతం కు పైగా దానధర్మాలకే కేటా యించిన ఘనత ఆయన కె దక్కిందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మార్పూరి శశి ధర్ నాయుడు, సీడ్స్ మల్లికార్జున నాయుడు, కొత్తూరి శ్రీకాంత్, తుర్లు ఆనంద్ యాదవ్, మోహన్ రెడ్డి, శేషా చలపతి నాయుడు, ఈ ఆర్ నాయుడు, బండి



బాలాజీ, నారాయణ స్వామి, మినర్వ ఏనుగొండ మధుసూదన్ నాయుడు, జోలె పాలెం దేవేంద్ర, తరగు శివారెడ్డి, హరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గోవిందుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-వెంకటేశ్వరస్వామిని దర్శించిన మంత్రి పొంగూరు నారాయణ దంపతులు**

**-స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన దంపతులు**



నెల్లూరు అక్టోబర్ 11(తరణం బ్యూరో )నెల్లూరులోని మంత్రి నివాసం వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పొంగూరు దంపతులకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ, పొంగూరు రమాదేవీలు శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరిపై గోవిందుడి ఆశీస్సులు, దీవెన్నలు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

# మంత్రి నివాసంలో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవీ పూజ

**- భక్తిశ్రద్ధలతో నిర్వహించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి**

నెల్లూరు అక్టోబర్ 11(తరణం బ్యూరో )రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ నివాసంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో దర్గాదేవి పూజ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. వేదపండితుల మంత్రోశ్చరణ, మహిళల భక్తిగీతాల నడుమ ఘనంగా పూజా కార్యక్రమాలను పొంగూరు రమాదేవి నిర్వహించారు. మంత్రి నివాసంలో జరిగిన దుర్గాదేవి పూజ కార్యక్రమానికి కులమతాలకతీతంగా 400 మందికి పైగా మహిళలు పాల్గొని పూజలు చేశారు. పూజాకార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరిని మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆప్యాయంగా పలకరించి అమ్మవారి చీరలు అందజేశారు. అదేవిధంగా పూజల అనంతరం మధ్యాహ్నం వారందరికీ భోజనం ఏర్పాట్లు చేశారు. దేవీశరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి వర్యులు



డాక్టర్ పొంగూరు నారాయణ నివాసంలో ఆయన సతీమణి రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవీ పూజకార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అక్కడికి విచ్చేసిన మహిళభక్తులందరు ఆనందం వ్యక్తం చేశారు.

# వినియోగదారులపై భారం పడకుండా మండలాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు

### జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు, అక్టోబర్ 11(తరణం బ్యూరో )వినియోగదారులపై భారం పడకుండా అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి ఉత్పత్తి ధరకే నిత్యావసర సరుకులను ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్లోని శంకరన్ సమావేశం మందిరంలో జిల్లాస్థాయి ధరల స్థిరీకరణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, ఎర్రగడ్డలు, టమోటాల ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని హోల్ సేల్, రిటైల్ వర్తకులతో మాట్లాడి ఇన్వాయిస్ ధరకే పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ కొనుగోలు చేసి ఎటువంటి ఆదాయం లేకుండా ఉత్పత్తి ధరకే ప్రజలకు అందేలా చూడాలన్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక దుకాణాల్లో పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్ తో పాటు ఉల్లిపాయలు, కందిపప్పు, మినపప్పు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ధరల పెరుగుదల సందర్భంగా వ్యాపారులు వినియోగదారులను మోసం చేయకుండా ఖచ్చితమైన తూకం అందించేలా తూనికల కొలతల శాఖల అధికారులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. హోల్ సేల్, రిటైల్ ట్రేడర్లు కూడా ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు సహకరించాలని




సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, మార్కెటింగ్ ఏడి అనిత, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాగ్, సివిల్ సప్లయిస్ డిఎం లక్ష్మీ నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# సురాయపాలెం ఇసుక రీచ్ ను పరిశీలన

### - పొదలకూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, అక్టోబర్ 11(తరణం బ్యూరో )సురాయిపాలెం ఇసుక యార్డును జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం పొగలుకూరు మండలం సురాయపాలెం ఇసుక యార్డ్ లో క్షేత్రస్థాయిలో ఇసుక పంపిణీ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇసుక రవాణాకు వచ్చిన టిప్పర్ డ్రైవర్లతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇసుకను ఎవరు బుక్ చేసుకున్నారు... ఎక్కడికి తీసుకెళ్తున్నారు... లోడ్ చేయడానికి ఎంత సమయం



పడుతుంది మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఏపీ సాండ్ మేనేజ్మెంట్ ఆన్లైన్ పోర్టల్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని సూచించారు. ఇసుక యార్డులో ఎంత మేర ఇసుక నిల్వ ఉంది.... ప్రతిరోజు ఎంత సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీపొదలకూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ ఆనంద్ తనిఖీ చేశారు. మద్యం పాలసీ కి సంబంధించి మద్యం దుకాణాల కేటాయింపునకు జరుగుతున్న దరఖాస్తుల ప్రక్రియను ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. పొదలకూరు ఎక్సైస్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మద్యం దుకాణాలకు గాను ఇప్పటివరకు 320 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.

# ఘనంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

### మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా

మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :స్థానిక 14 వ వార్డు వైకాపా పార్టీ కార్యాలయంలో మాజా మంత్రి మరియు పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మెన్ కరీముల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 14 వార్డు కౌన్సిలర్ షేక్ షబానా, మాజీ కౌన్సిలర్ హాస్మత్ జాన్, రమాదేవి, షంతాజ్, సుమియ, మీనా, గీత, రజియా, కావ్య, యర్రం రెడ్డి, ఆటో యూనియన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక ప్రజలకు కేక్, స్వీట్స్ పంచి పెట్టారు. ఇందులో భాగంగా ఎస్ ఏ. కరీముల్లా మాట్లాడుతూ మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి హృదయ పూర్వక ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి విడ దీయ్యరాని అనుబంధం ఉందన్నారు. భవిష్యత్తు రాజకీయాల్లో ఆయన మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. పెద్దిరెడ్డికి కలియుగ ఆరాధ్య దైవం శ్రీనివాసుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండడంతో



పాటు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోటవీధిలో ఘనంగా శ్రీ విజయ దుర్గాదేవి మహోత్సవాలు

మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :దసరా దేవీ శరన్నవరాత్రులను పురస్క రించుకొని స్థానిక కోటవీధి నందు శ్రీ విజయదుర్గా దేవి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఈ నెల 9 నుండి 13 వ తేది ఆదివారం వరకు శోభయమానంగా కోన సాగ నున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీ మహా గణపతి పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, ఆవాహిత (మహర్నవమి) బ్రహ్మగణ మండప పూజ, సకల దేవతా సహిత శ్రీ విజయ దుర్గా దేవి హోమము, మహా పూర్ణాహుతి, మహా నైవేద్యము, మంత్ర పుష్పము, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద విని యోగము, సాయంత్రం షోడశోపచార పూజ లు భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. విజయ దశమి రోజు శనివారము విశేష పూజలు జరుగుతాయని పేర్కొన్నారు నవయుగ స్వర్ణకార సంఘం, మదనపల్లె జ్యువెలర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ సాయంత్రం మేళతాళాలతో, బళ్ళారి డ్రమ్స్, బాణాసంచా వేడుకలతో, పుష్ప పల్లకిలో అమ్మవారి ఊరేగింపు, అంగరంగ వైభవంగా జల నిమజ్జనము జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు దుర్గా దేవి ని దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమం లో శ్రీ విజయ దుర్గాదేవి



భక్తులు, మదనపల్లె జ్యువెలర్స్ అసోసియేషన్, నవయుగ స్వర్ణకార సంఘం, నాయకులు పచ్చి పాల రామకృష్ణ అచారి, డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, యుగంధర్ ఆచారి, విశ్వ, చిన్న మరియు కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న నాగ జగదీష్




(అనకాపల్లి.అక్టోబర్11,తరణం ప్రతినిధి)స్థానిక నిదానం దొడ్డి లో గల శ్రీశ్రీశ్రీ కామాక్షి దేవి కోవెలలో దేవీ నవరాత్రులు మహోత్సవ సందర్భంగా అమ్మవారికి దసరా ఉత్సవాలు జరుగుచున్న సందర్భంగా మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మవారి దర్శనం నకు వెళ్లిన సందర్భంగా కమిటీ సభ్యులు నాగ జగదీష్ ఆహ్వానించి అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు ఇచ్చిన అనంతరం కమిటీ నిర్వాహకులు కోటిపల్లి శ్రీనివాసరావు నాగ జగదీష్ ను శాలువాతో సత్కరించి అమ్మవారి మెమొంటో ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేగుల సత్యనారాయణ బొడ్డేడ మురళి కర్రి మల్లేశ్వరరావు మల్ల గణేష్ దొడ్డి జగదీష్ సాలాపు నాయుడు దాడి అప్పారావు కొణతాల బాల రామోజు శ్యామసుందర్ బుద్ధ భువనేశ్వరరావు విల్లూరి సత్తిబాబు దాడి వేణు విల్లూరి రమణబాబు వానపల్లి కోటేశ్వరరావు పెంటకోట శివరాం సూరిశెట్టి బల్లమ్మ బొడ్డేడ అప్పల నరసయ్య కోటిపల్లి జేజిబాబు కొమ్మర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రిదేవి గా దర్శనమిచ్చిన గంగాభవాని అమ్మవారు



సిద్దవటం అక్టోబర్ 11(తరణం విలేఖరి) శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అందులో భాగంగా మాధవరం-1 పంచాయతీ బంగారుపేటలో ఉన్న శ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి.శుక్రవారం తొమ్మిదో రోజు గంగాభవాని అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఫ్యామిలి ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు, రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అలంకరణ నిర్వహించారు.వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో దుర్గాష్టమి వేడుకలు



రాజంపేట.అక్టోబర్. 11(తరణం ప్రతినిధి) శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ ,సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు సోదరుడు యల్లటూరు శివరామరాజు.రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం లోని జనసేన పార్టీ కార్యాలయంలో దుర్గాష్టమి సందర్భంగా శక్తి స్వరూపిణి అమ్మబివారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి,జనసేనపార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు.ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగ భాగ్యాలతో ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆ శక్తి స్వరూపిణి కృపా, కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉంటూ, ప్రజలు అభివృద్ధి చెందాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,జనసేన నాయకులు సమ్మెట శివప్రసాద్ , పత్తి నారాయణ, నారదాసురామచంద్ర, ప్రశాంత్, శివశంకర్ రాజు, సాయి, చింతల శివ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం



రాజంపేట.అక్టోబర్. 11(తరణం ప్రతినిధి)శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజంపేట పట్టణంలోని అమ్మవారిశాల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు దసరా ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం. ఈ సందర్భంగా వేద పండితులు బాల సుబ్రహ్మణ్యం ని అమ్మవారి దుశ్యాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ,జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయాల్లో పూజలు చేసిన బత్యాల



రాజంపేట.అక్టోబర్. 11 (తరణం ప్రతినిధి)శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజంపేట పట్టణంలోని శ్రీ మత్కన్యకాపరమేశ్వరి దేవి, శ్రీ వీర చౌడేశ్వరి దేవి, సాదు కామాక్షమ్మ ఆలయాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు శుక్రవారం పూజలు చేశారు. ముందుగా శఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు అమ్మవారి శాల కు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాధు కామాక్షమ్మ,శ్రీ వీర చౌడేశ్వరి దేవి ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు వేదమంత్రాలతో అ శాలువా పూలమాలతో బత్యాలను సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు, చౌడేశ్వరిదేవి, సాదు కామాక్షమ్మ ఆలయ కమిటీ సభ్యులు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దినిగా విజయదుర్గ అమ్మవారు



సిద్ధవటం అక్టోబర్ 11(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం ఉప్పరపల్లి పంచాయతీ సాయినగర్ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 9వ రోజు విజయదుర్గ అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకుడు పుత్తా బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అర్చకులు అమర్నాథ్ శర్మ అమ్మవారికి మంత్రోచ్చారణ చేశారు.సాయంత్రం అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చన పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# వైభవోపేతంగా నవరాత్రి ఉత్సవాలు

## నేడు సాంస్కృతిక కార్యక్రమాలు స్కాలర్షిప్స్
## చీరలు పంపిణీ
## అష్టలక్ష్మి గా శ్రీ చౌడేశ్వరి దేవి దర్శనం



మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి పట్టణం నీరుగట్టువారి పల్లి నందు వెలిసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయం నందు నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. ఎనిమిదవ రోజు శుక్రవారం అమ్మ వారు అష్టలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య లు మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా ఆలయంలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది ఎంతో వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఎనిమిది రోజులుగా అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిచ్చా రన్నారు.చివరి రోజైన శనివారం అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శన మిస్తారన్నారు. అదేవిధంగా సాయంత్రం మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, చీరల వేలం ఉంటుందన్నారు.కావున భక్తాదులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని దిగ్విజయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ, గౌరవ ఉపాధ్యక్షులు రామిశెట్టి నీలకంఠ, మోడెం సిద్ధప్ప, ఉప్పు రామచంద్ర, మోడెం నాగరాజ, చౌడేశ్వరి యువజన సంఘం నాయకులు ఉప్పు శ్రీనివాసులు, శీలం రమేష్, జీ. లక్ష్మి నారాయణ, బండి నాగరాజు, లు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరీ ప్రజలందరి నీ చల్లగా చూడు తల్లి

## రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం



అన్నమయ్య అక్టోబర్ 11( తరణం బ్యూరో)శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నమయ్యజిల్లా జిల్లా లోని రాజంపేట పట్టణంలోని అమ్మవారిశాల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు దసరా ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వేద పండితులు బాల సుబ్రహ్మణ్యం ను అమ్మవారి దుశ్యాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు టీడీపీ,జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## వాల్మీకి మహాసేన డిమాండ్

మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి మహాసేన డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, నల్లబోతుల సుదర్శన బాబు లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు ఈ నెల 17వ తేదిన ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వాల్మీకి విగ్రహాలకు పాలాభిషేకం, పులాభిషేకం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సర్వ జన బోధన ఆసుపత్రి నందు రోగులకు బ్రేడ్ పండ్లు పంపిణి చెస్తామని తెలిపారు. అలాగే చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. ప్రాంతీయ వ్యత్యాసం తొలగించే వాల్మీకులందరినీ ఎస్టీ జాబితాలో పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లోనూ ప్రతి యేటా వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని, జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే సీట్లు, నామినేటెడ్ పదవులతో పాటు వాల్మీకుల న్యాయమైన కోర్కెలు తీర్చాలన్నారు. వాల్మీకుల వృద్ధాప్య ఆశ్రమానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ జిల్లా అధ్యక్షులు బోగిటి కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు వై.విజయకుమార్, జిల్లా నాయకులు ముత్త రాసి రవి, మునస్వామి, మదనపల్లి నియోజకవర్గ నాయకులు శ్రీనివాసులు, బొగ్గిటి చంద్ర, బంగారు శంకర లు పాల్గొన్నారు.



# వైవీయూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నియమించిన రాంప్రసాద్ రెడ్డిని తొలగించాలి

## -ఎస్.ఎఫ్.ఐ ఖాజీపేట మండల కార్యదర్శి అభినయ్ కుమార్.

కడప, చిన్న చౌక్, అక్టోబరు-11-(తరణం విలేఖరి)- లైంగిక ఆరోపణలు నిజమని కమిటీ రిపోర్టు ఇచ్చిన కామాంధుడు రాంప్రసాద్ రెడ్డిని వై వి విశ్వ విద్యాలయం నందు రిజిస్ట్రార్ గా నియమించడం దారుణమని, ప్రభుత్వం తక్షణమే రిజిస్ట్రార్ పదవినుండి రాంప్రసాద్ రెడ్డిని తొలగించాలని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి అభినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఖాజీపేట మండల ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించినవిలేఖరుల సమావేశంలో అభినయ్ కుమార్ మాట్లాడుతూ 2011 సంవత్సరంలో తెలుగు డిపార్ట్మెంట్లో తన పిహెచ్ డి స్కాలర్ లను (మహిళలను) వేధింపులకు గురిచేసాడనే ఆరోపణలు రావడంతో యూనివర్సిటీ కమిటీ వేయడం జరిగిందని, ఆ కమిటీ కూడా ఆరోపణలు నిజమేనని నిర్ధారించడం జరిగిందని, అందుకు గాను వైవీయూ కమిటీ క్రమశిక్షణచర్యల్లో భాగంగా అతనికింద మూడు సంవత్సరాలపాటు ఎటువంటి పిహెచ్ డి మహిళా స్కాలర్స్ ని నియమించిన కూడదని, రెండునెలల ఇంక్రిమెంట్ ను కూడా కట్ చేయడం జరిగిందని తెలిపారు.అటువంటి వ్యక్తిని మళ్ళీ ఇప్పుడు యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నియమించడం అంటే విద్యా ప్రమాణాలకు తూట్లు పొడవడమేనని అన్నారు. ఇంకెవ్వరూ లేరు అన్నట్లు ఇటువంటి లైంగిక ఆరోపణలు కలిగిన వ్యక్తిని రిజిస్ట్రార్ గా నియమించడం దారుణమని ఆయన అన్నారు.పేరు,పలుకుబడితో అక్రమ దారులలో పదవులను అనుభవిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు లైంగిక ఆరోపణలు నిజమని తేల్చిన రిజిస్ట్రార్ రాంప్రసాద్ రెడ్డిని తొలగించాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని అన్నారు.సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ కాజీపేట మండల్ నాయకులు చాంద్, సుమంత్, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాగ్ పోగొట్టుకున్న విద్యార్థి కి గంటలోనే అప్పగించిన పోలీసులు

(విశాఖపట్నం.అక్టోబర్11,తరణం (ప్రతినిధి)గాజువాక క్రైమ్ పోలీసులు సకాలంలో స్పందించి విద్యార్థికి బ్యాగ్ అందించిన క్రైమ్ పోలీసులు.వివరాల్లోకి వెళ్తే మౌళి మణి వర్మ , నగరంలోని ప్రముఖ కళాశాలలో బీ టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు.విద్యార్థి మణి వర్మ గాజువాకలోని బంధువులైన శుభకార్యం నిమిత్తం వచ్చాడు అయిపోయిన తర్వాత తన సొంత ఊరు నక్కపల్లి వెళ్లడానికి బీసీ రోడ్లో ఆటో ఎక్కి పాత గాజువాకలో దిగిపోయాడు.అదేవిధంగా పాత గాజువాకలో నక్కపల్లి వాడడానికి బస్సు ఎక్కాడు బస్సు ఎక్కిన తర్వాత చూసుకుంటే బ్యాగు కనిపించకపోయేటప్పటికి వెంటనే స్పందించి డయల్ 100 కి కాల్ చేశాడు కాల్ చేసిన మరుక్షణం గాజువాక క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు స్పందించి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ సీతారామయ్యకు సమాచారం ఇచ్చారు. కానిస్టేబుల్ సీతారామయ్య వెంటనే పలు సీసీ కెమెరాలు చెక్ చేసి బ్యాగ్ సమాచారం తెలుసుకున్నారు. బ్యాగ్ లో 1,70,000 విలువైన ల్యాప్టాప్ మరియు సెల్ఫోన్ ఉండడం గమనించారు వెంటనే బాధితుడికి ఫోన్ చేసి బ్యాగ్ దొరికింది అని చెప్పగానే ఆనందంతో గాజువాక క్రైమ్ కానిస్టేబుల్ సీతారామయ్యకు ధన్యవాదాలు తెలిపారు,గాజువాక క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు కానిస్టేబుల్ సీతారామయ్యను అభినందించారు.బ్యాగ్ దొరకడంతో విద్యార్థి ఆనంద వ్యక్తం చేశారు.



12.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/11/2024 7:45 PM Page 5



# సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (తరణం ప్రతినిధి): సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సైబర్ క్రైమ్స్ డిసిపి బి.బాలాదేవి, ఎస్ బి డిసిపి సాయిశ్రీ, మహిళా శిశు భద్రత విభాగం డిసిపి సృజన కర్ణం నేతృత్వంలో ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల నుండి ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా మహిళా అధికారుల ప్రమేయాన్ని హైలైట్ చేసింది. ఈ వేడుక పండుగ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడమే కాకుండా పాల్గొనే వారందరిలో ఐక్యత, యొక్క స్ఫూర్తిని నొక్కి చెప్పింది. ఈ వేడుకల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కలిసి బతుకమ్మ ఆడుతూ, సంప్రదాయ పాటలు పాడుతూ పండుగ సాంస్కృతిక సారాన్ని చాటారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి, అందరూ పెద్ద వృత్తాకారంలో నృత్యం చేస్తూ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, జాయింట్ సిపి (ట్రాఫిక్) డి.జోయెల్



డేవిస్, సైబర్ క్రైమ్ డీసీపీ బి.బాలాదేవి, ఎస్ బి డీసీపీ సాయిశ్రీ, స్త్రీ, శిశు భద్రత విభాగం డీసీపీ సృజన కర్ణం, షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ సునీత, సీఏవో అడ్మిన్ గీత, ఇతర ముఖ్య అధికారులు, మహిళా సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, అధికారులు, మహిళా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా కు శ్రద్ధాంజలి, వ్యాపార దిగ్గజంకు ఘనంగా నివాళ్లు.

### .గుండె గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ లో

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల మక్త గ్రామస్తులు గుండె గణేష్. పి నర్సింగరావు, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మక్త పోచమ్మ దేవాలయం వద్ద అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శనంగా తీసుకొని వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. రతన్ టాటా జీవితం ఎందరికో ఆదర్శమని, ప్రపంచంలోనీ ధనవంతులలో అయన ఒకరుగా నిలవడం మన దేశానికి గర్వకారణమన్నారు. అయన లేని లోటు వ్యాపారస్థులకు తీరని లోటని ఆవేదన వ్యక్త%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో పి నర్సింగ్ రావు, కే శ్రీధర్, జి




దయానంద్ ముదిరాజ్, జి.రాజు, డి.శేఖర్, రాము, చిన్న శ్రీను, దినేష్, వీరేందర్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయలి

### ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ (ఉట్నూర్ )అక్టోబర్ 11(తరణం బ్యూరో )ఈనెల 19న ఉట్నూర్ మండలంలోని తాటిగూడ గ్రామంలో అమరజీవి కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.జల్, జంగల్,జమీన్ కోసం ఆదివాసుల హక్కులకై నిరంతరం పోరాడిన యోధుడు కుమ్రం భీం అని పేర్కొన్నారు.తాటిగూడ గ్రామంలో కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని, ఆదివాసులు పెద్దలు, అన్ని సంఘాల భారీ సంఖ్యలో తరలివచ్చి



ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే లో భాగంగా బతుకమ్మ కుంట శుభ్రత

### ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు

ఖానాపూర్ అక్టోబర్ 11(తరణం బ్యూరో ) రానున్న బతుకమ్మ పండుగలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఖానాపూర్ మండలంలోని పాతర్లపాడు గ్రామంలో గల చెరువును పరిశుభ్రం చేశా మనీ మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు శుక్రవారం గ్రామ పరిశుభ్రతను పరిశీలించిన రత్నాకర్ బతుకమ్మ కుంట కూడా పరిశుభ్రంగా మలిచారు ఆడపడుచులు ఆడే బతుకమ్మ పండుగ నిమజ్జనానికి మండలంలోని గ్రామాల్లో గల కుంటలు చెరువులు దారిపొడినా పరిశుభ్రం చేసి కుంటలను చెరువులను కూడా గట్టుగా ఏర్పరిచి బతుకమ్మలను హంపి పంపే విధానంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా




చూడాలని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శి కారాబార్లనుపారి శుద్య సిబ్బందిని రత్నాక్రావు ఆదేశించారు

# దుర్గామాత, బతుకమ్మల గోదావరి నది లో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించినమున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం

ఖానాపూర్ అక్టోబర్ 11(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గౌతమి గోదావరి నది తీరానా జరగబోతున్న దుర్గామాత, బతుకమ్మల నిమర్జనం ఏర్పాట్లనుస్థానిక ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం తదితరులు శుక్రవారం సందర్శించారు సత్యం మాట్లాడుతూ జరగబోయే దుర్గాదేవి నిమర్జనం సందర్భంగా గోదావరి నది తీరం వద్ద పారిశుద్ధ్య పనులు, రాత్రివేళ విద్యుత్ దీపాల ఏర్పాటు, గజ ఈత గల ఏర్పాటు మున్సిపాలిటీ పలకవర్గం తరఫున చేయించామని నిమర్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు రానున్న బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు కూడా సవ్యంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్



నాయకులు నాయిని సంతోష్ షబ్బీర్ పాషా కో ఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ నాయకులు సలీం ఖాన్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమీన్ పూర్ లో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ

### మున్సిపల్..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, అక్టోబర్ 11 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో అమీన్ పూర్ మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్



పరిధిలోని పెద్ద చెరువు వద్ద చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ టిపిఆర్ మాట్లాడుతూ..ప్రపంచంలోనే ప్రకృతిని, పూలను పూజించే అతి గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలకు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

పఠాన్ చేరు, అక్టోబర్ 11 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ రుద్రరంలో గల గీతం దిమ్డ్ విశ్వవిద్యాలయంలో పనిచేసే చోట మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం' ఇతివృత్తంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని' గురువారం నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వృత్తిపరమైన వాతావరణంలో మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం ప్రాముఖ్యతను చాటి చెప్పారు. మానసిక ఆరోగ్యం, దాని ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి బృంద చర్చలు, వక్తృత్వ పోటీలు, విలువలను చాటి చెప్పే ప్రదర్శనలు ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ అంశంపై ఓ చలన చిత్ర ప్రదర్శనతో పాటు స్వాంతన చేకూర్చే మాటల పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటిలో పాల్గొన్న వారికి రోజువారీ జీవితంలో, ముఖ్యంగా కార్యాలయంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై లోతైన అవగాహనను కల్పించారు.

'మానసిక స్థితిస్థాపకతను నిర్మించడం, కళాశాల నుంచి కెరీర్ కు పరివర్తనలో వృద్ధి చెందడం' అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఉడాన్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రియాంక శర్మ, ప్రముఖ బహుళజాతి సంస్థ కార్పొరేట్ సైకాలజిస్ట్ దేబన్ విట్టా కహలీ, గీతం అధ్యాపకులు ప్రొఫెసర్ డీఆర్ పీ చంద్రశేఖర్, డాక్టర్ సాకిబ్ ఖాన్, సుబ్బు పేటేటి, డాక్టర్ నవ్య సంకీర్తన, విద్యార్థిని దీక్షిత తదితరులు పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం గురించి బహిరంగ చర్చలను



ప్రోత్సహించడం, ప్రతిష్టకు మచ్చతెచ్చే వాటిని ముందుగానే నివారించడం, వ్యక్తిగత, వృత్తిపరమైన కార్యకలాపాలలో ప్రజలు ఎదుర్కొనే మానసిక క్షేమ సవాళ్లను ప్రతిబింబించేలా ఇందులో పాల్గొనే వారిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు సాగాయి. వీటిని నిర్వహించడం ద్వారా, గీతం హైదరాబాద్ మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న సహాయ క వ్యవస్థలపై అవగాహన పెంచే ప్రపంచ ఉద్యమానికి తనవంతు చేయూతను అందించింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో పాల్గొననున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### ఆహ్వానించిన హిందూ ఉత్సవ కమిటీ

ఖానాపూర్ అక్టోబర్ 11(తరణం బ్యూరో ) ప్రతి ఏటా జరిగే దసరా ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఆహ్వానం పలికిన హిందూ ఉత్సవ సమితి శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో ఉట్నూరులో కలిసి ఖానాపూర్ పట్టణం లోని రామ్ లీలా మైదాన్ జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కొరారు అనంతరం సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కార్యదర్శి శెట్టి శ్యామ్ రావు మాజీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు కరిపే శ్రీనివాస్ బాల్సంకుల రాజేందర్లు కలిసారు విశ్వహిందూ పరిషత్ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా దుర్గామాత అమ్మవారిని ఊరేగించి స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫలితాలు రావణాసురుని



దహనం చేస్తారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు వివిధ పట్టణ ప్రముఖులు పాల్గొనగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారు

# దసరా పండుగ రావణ దహన విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ శాఖ ఉత్సవ సమితి

ఖానాపూర్ అక్టోబర్ 11(తరణం బ్యూరో ) ఖానాపూర్ పట్టణంలో విజయదశమి దసరా సందర్భంగా దశ కంట రావణ విగ్రహ దహన కార్యక్రమం ఏర్పాట్లను పట్టణ మున్సిపల్ శాఖ హిందూ ఉత్సవ సమితిలో శుక్రవారం పరిశీలించారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రామ్ లీలా మైదానంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా పండుగ ఏర్పాట్లను హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంస్కృతిక కార్యక్రమాలు రావణాసుర



దహన కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఖానాపూర్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరికీ విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు నాయిని సంతోష్ కోఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు రచమల్ల రాజశేఖర్, మంత్ర రాజం దేవేందర్, తుమ్మలపల్లి లక్ష్మణ్ రాజేందర్, గౌరీకార్ రాజు,కారిపే శ్రీనివాస్, ఘంటసాల గంగాధర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంతరాజ్యం సురేష్ మాట్లాడుతూ శాంతియుతంగా ఉత్సాహంగా రావణ దహన కార్యక్రమం లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# గీతంలో ఘనంగా నవరాత్రి వేడుకలు

పఠాన్ చేరు, అక్టోబర్ 11 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ రుద్రారంలో గల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో విద్యార్థులు బతుకమ్మ, నవరాత్రి సంబరాలను'జష్న్-ఎ-బహార' పేరిట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, హాజరైన వారికి శాశ్వత జ్ఞాపకాలను మిగిల్చింది. తొలుత, బతుకమ్మ తయారీతో ఈ సంబరాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పూల పండుగ స్ఫూర్తితో అందమైన సాంప్రదాయ పూల అలంకరణలను రూపొందించారు. ఆ తరువాత రంగోలి పోటీలో ఉత్సాహ భరితంగా పాల్గొని, తమ సృజనాత్మకతను క్లిష్టమైన రంగోలీ డిజైన్ల ద్వారా ప్రదర్శించి, పండుగ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా, ఫుడ్ స్టాల్స్ రుచికరమైన వివిధ రకాల వంటకాలను అందించి, విభిన్నమైన వంటల ఆనందాన్ని ఆస్వాదించడానికి వీలు కల్పించాయి. ఇక చివరగా, ఈ వేడుకలను మరపురాని గర్బా నైట్ తో ముగించారు. ఇక్కడ విద్యార్థులు నవరాత్రి పండుగ లయకు అనుగుణంగా నృత్యం చేస్తూ, మైమరచిపోయారు. సాంప్రదాయ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ స్ఫూర్తిని కలిపి 'జష్న్-ఎ-బహారా'లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఒక చిర స్మరణీయ కార్యక్రమంగా మారింది.గీతంలో ఉత్సాహంగా ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవంగీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్-లో శుక్రవారం 'ప్రపంచ వాస్తుశిల్పుల దినోత్సవా'న్ని ఎంతో ఉత్సాహభరితంగా, సందడిగా నిర్వహించారు. పర్యా వరణంతో పాటు జన సమూహాలకు సేవలందించ డంలో ఆర్కిటెక్చర్ పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించే లక్ష్యంతో దీనిని జరుపు కున్నారు. భవనాల రూపకల్పన, పట్టణ ప్రణాళికలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను వెలికితీసి, వాటిని ఇతరులతో పంచుకోవడాన్ని ప్రోత్స హించారు. ఆర్కిటెక్చర్ విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించే అద్భుతమైన ఫోటోగ్రఫీ ప్రదర్శనతో ఈ వేడుకలు ఆరంభమయ్యాయి. హైదరాబాద్ చుట్టుపక్కల నుంచి సేకరించిన అద్భుత నిర్మాణాల ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. కనులకు ఇంపుగా ప్రదర్శించే నైపుణ్యాలను ఈ ప్రదర్శన తేటతెల్లం చేయడమే గాక, వాటి క్లిష్టమైన వివరాలను, అద్భుత నిర్మాణ పనితీరు, పరిసరాలతో దానికున్న అనుబంధాన్ని ఆ చిత్రాలు ప్రస్ఫుటీకరించాయి. ఈ ప్రదర్శన తరువాత, 'పట్టణ ప్రణాళిక, మహిళల భద్రత' అనే అంశంపై చర్చాగోష్ఠిని నిర్వహించారు. మహిళ లకు అభద్రతా భావానికి దోహద పడే పట్టణ రూపకల్పనలో ఎదురవుతున్న సవాళ్లను





విద్యార్థులు ఈ సందర్భంగా చర్చించారు. పట్టణ ప్రదేశా లలో భద్రతను పెంపొందించ డంలో ఆర్కిటెక్చరల్ డిజైన్ పాత్రపై మంచి అవగాహనను ఏర్పరచుకున్నారు. లింగ- సున్నితమైన పట్టణ ప్రణాళిక గురించి ఆలోచనాత్మక, ఉద్వేగభరితమైన సంభా షణలకు ఈ చర్చ దారితీసింది. ఆలోచింపజేసే ఆర్కిటెక్చరల్ డాక్యుమెంటరీ ప్రదర్శనతో వేడుక ముగియ డమే గాక, వాస్తుశిల్పం యొక్క విస్తృత సామాజిక ప్రభావాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులను మరింత ప్రోత్సహించింది. ఆర్కిటెక్చర్-లో సమగ్ర రూపకల్పన ప్రాముఖ్యత గురించి సృజనాత్మకత, అవగాహన రెండింటినీ పెంపొందించడం ద్వారా అర్థవంతమైన చర్చలలో పాల్గొనే వేదికగా ఉప కరించింది. చివరగా విజేతలు, కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. దీనిని అసిస్టెంట్ ప్రొఫెసర్ తపతి తపస్విత భంజా, విద్యార్థి బృందం శివాని, ముస్కాన్, అనుశ్రీ, భవ్య సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి అలంకారంలో అమ్మవారు





ఒంటిమిట్ట అక్టోబర్ 11 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రులలో భాగంగా 9వ రోజు శుక్రవారం మహార్నవమి సందర్భంగా ఆలయంలో ఉదయం వాసవి హోమం, గణపతి హోమం, నవగ్రహ హోమం జరిగినది. సాయంకాలం 7 గంటల నుండి వాసవి మాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చినవి.మంత్రపుష్పం ,నవ మంగళహారతులు తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఆలయ అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




నిర్మల్ అక్టోబర్ 11(తరణం బ్యూరో )కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.శుక్రవారం నిర్మల్ జిల్లా దిలవార్ పూర్ సిర్గాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద రుణం అందించబడిన బ్రాయిలర్ కోళ్ల ఫామ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం చేయాలనుకునే వారికి 35 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని గరిష్టంగా 20 లక్షల రూపాయల సబ్సిడీ పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కోళ్ల ఫారానికి 20 లక్షల రుణం మంజూరు చేయబడిందని అన్నారు. ఇదే విధంగా అర్హులైన వాళ్లందరూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ నర్సింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి పర్వదిన సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

## జిల్లా ఎస్ .పి వి.హర్షవర్ధన్ రాజు




కడప అక్టోబర్ 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని కోరుటుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాలవారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

# శ్రీ దుర్గమ్మను దర్శించుకున్న ఆడారి.కుమారస్వామి

(అనకాపల్లి.అక్టోబర్11,తరణం ప్రతినిధి)శ్రీ దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా నవదుర్గ ఉత్సవ కమిటీ విజయరామరాజుపేట వారు ఏర్పాటు చేసిన అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో శుక్రవారం అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు విజయరామరాజుపేట గ్రామ కమిటీ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మట్టి గణపతి ప్రచారకర్త వినాయక నిమజ్జనోత్సవం కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందిరి,ఈ సందర్భంగా నవదుర్గ అమ్మవారి దేవాలయం కమిటీ చైర్మన్ ఉగ్గిన శ్రీనివాసరావుమరియు కమిటీ. ప్రతినిధులు ఆడారి కుమారస్వామిని గౌరవంగా సత్కరించిరి.అనంతరం కుమారస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి ఉత్సవాలు నిమజ్జనం చేసే విగ్రహాలు మట్టి గణపతిని పూజించండి అదేవిధంగా దుర్గాదేవి నవరాత్రులలో నిమజ్జనం చేసే విగ్రహాలు కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఉత్సవ విగ్రహాల వాడరాదని మట్టి విగ్రహాలను వాడాలని ఈ సందర్భంగా కమిటీని కోరిరి. ఇప్పటికీ 95 శాతం దుర్గాదేవి విగ్రహాలను శుద్ధమైన మట్టితోనే భక్తులు విగ్రహాలను పూజిస్తున్నారని ఒక ఐదు శాతం దుర్గాదేవి విగ్రహాలని అప్పటికప్పుడే పెట్టేటప్పుడు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలు పూజిస్తున్నారని దానివల్ల మనం అమ్మవారి కృపకు పాత్రులు



కాలేయమని. నవదుర్గ ఉత్సవ కమిటీ వారు ప్రతి ఏటా ఉత్సవాలను అత్యంత ఘనంగా జరుపుతున్నారని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నవరాత్రులు భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం అనగా భిక్ష ఏర్పాటు చేస్తూ ప్రజలు భక్తుని యొక్క మన్ననలు ఈ ఉత్సవ కమిటీ పొందుతుందని ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీ ఉగ్గిన శ్రీనివాసరావు మరియు కమిటీని ప్రత్యేకంగా అభినందించిరి.ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు

## కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప అక్టోబర్ 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని ఈ పండుగ జిల్లా ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రకటనలో జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్ట శక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ విజయదశమి పండుగ అందరికీ మంచి చేకూర్చాలని, సకాలంలో మంచి వర్షాలు కురిసి జిల్లాలో పంటలు సమృద్ధిగా పండాలని, అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# జపాన్ సంస్థకు నోబెల్ శాంతి బహుమతి

స్టాక్‌హోం: అక్టోబర్ 11. (తరణం బ్యూరో)ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి -2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది.ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది."హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా )గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు.మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి ( ప్రకటించారు. అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకుడు మదన్మోహన్



లక్కిరెడ్డిపల్లె అక్టోబర్ 10 తరణం విలేఖరి నూతనంగా ఏర్పాటైన టిడిపి కార్యాలయంలో మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీటీసీ మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ దుర్గామాత మహిషాసురుని సంహరించి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అని మండల ప్రజలందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజిస్తారని పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరాపండుగ జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో,ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ఆ తల్లిని కోరుకుంటున్న అని ఆయన తెలియజేశారు

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 11(తరణం విలేఖరి) : మండలంలోని కొత్తపల్లె సమీపంలో వెలసిన శ్రీ కోడూరు దుర్గాంబ దేవి సన్నిధిలో శుక్రవారం జరిగిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, మిల్లు శ్రీను, గోడి రమణారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు చెన్ను పల్లె సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, పూజ శివ యాదవ్, ఉప సర్పంచ్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, కొండా రమణారెడ్డి తో సహా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి పరికరాలను పంపిణీ చేసిన సాయి లోకేష్



రాజంపేట.అక్టోబర్. 11(తరణం ప్రతినిధి) కేంద్రం ప్రభుత్వం మినిస్ట్రీ ఫర్ సోషల్ జస్టిస్ ద్వారా వికలాంగులకు మరియు దివ్యాంగులకు దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతు న్నాయని అందులో భాగంగా శుక్రవారం చెవిటి వారికి వినికిడి పరికరాలను అలిమికో సంస్థ ద్వారా మంజూరా చేయించి రాజంపేట మండలం పెద్దకారంపల్లి పంచాయతీ అరుంధతి వాడ చెందిన గంపాల సుబ్బయ్య, నాగిపోగు సుబ్బమ్మ, సుబ్బారాయుడు లకు వినికిడి పరికరాలు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క సంస్థ ద్వారా వారికి కావలసిన పరికరాలను పొందవచ్చున్నారు.అందుకు తన వంతూ ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ అచ్చమ్మ మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ తమ గ్రామానికి హామి ఇచ్చిన వెంటనే దేవాలయానికి మైక్ సెట్ గతంలో ఇవ్వడంజరిగిందని, ఇప్పుడు వినికిడి పరికరాలు పంపిణీ చేసినందుకూ కృతజ్ఞతలు తెలిపి వారి గ్రామ సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ,, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘానికి ఈవీఎం ల మీద అంత మోజెందుకో

## అనేక అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎం. లు వాడడం లేదు.

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,రాజ్య సభ మాజీ సభ్యులు , ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.



కమలాపురం, వేంపల్లి. అక్టోబర్ 11(తరణం విలేకరి)అనేక రాజకీయ పార్టీలు,అనేక మంది రాజకీయనాయకులు,అనేకమందిమేధావులు,మెజారిటీ ప్రజలు ఈవీఎం ల మీదఅనుమానాలు ,సందేహాలు వ్యక్తం చేస్తూ వుంటే ఎన్నికల కమిషన్ ఈవీఎం లే వుండాలని పంతానికి, పట్టింపుకు పోవడం దురదృష్టకరం.అమెరికా,బ్రిటన్,జర్మనీ,జపాన్,మలేసియా,అర్జెంటీనా,ఆస్ట్రేలియా,బంగ్లాదేశ్,కెనడా,ఫిన్లాండ్,ఐర్లాండ్,ఇటలీ,నెదర్లాండ్స్,నార్వే,పాకిస్థాన్,స్పెయిన్,స్వీడన్ లాంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక దేశాలన్నీల బదులు పేపర్ బాలేట్ నే వాడుతున్నాయిబంగ్లాదేశ్,జర్మనీ,ఫిన్లాండ్,ఐర్లాండ్,కజకిస్థాన్,నెదర్లాండ్స్ తదితర దేశాలు కొన్నాళ్ళు ఈవీఎంలు వాడి,తర్వాత విరమించుకుని పేపర్ బాలేట్వాడుతున్నాయి.మనదేశం లో 2004 వరకు పేపర్ బాలెట్ వాడాము స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పుడు కూడా పేపర్ బ్యాలెట్టే వాడుచున్నాము.బిజెపి అగ్రనేత అద్వానీ,సుబ్రమణ్య స్వామి,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి,తదితర నాయకులందరూ ఏదో ఒక సమయంలో లో ఈవీఎం ల పై అనుమానాలు వ్యక్తం చేసినవారే.వ్యయ ప్రయాసలు తక్కువగా వుండడం,కౌంటింగ్ సులభం,కౌంటింగ్త్వరితం,చెల్లని ఓట్లు లేకపోవడం ఇలాంటి ప్రయోజనాలు ఈవీఎం ల ద్వారా వుండేది నిజమే. కానీ అసలయింది లేదే! అదే విశ్వసనీయత.అది లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థమే లేదు.కాబట్టి భవిష్యత్తులో జరగబోవు ఎన్నికల్లో ఈవీఎం ల స్థానం లో పేపర్ బాలేట్ వాడడమా లేక ఈవీఎం ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి.ల లోవున్న వాపెట్ స్లిప్పులు ఓటర్ చేతిలోకి వచ్చి ఓటరు బాక్స్ లో వేసేవిధంగా ఈవీఎం ల లోమార్పులు తెచ్చేవిధంగా కృషి చేయాలని ఎన్నికల సంఘానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు

## బాలికలు ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఐఏఎస్






అన్నమయ్య అక్టోబర్ 11( తరణం బ్యూరో )అన్నమయ్యజిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్, అన్నమయ్య జిల్లా వారి అధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ స్పందన హాల్ నందు అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. . ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఐ ఏ ఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ప్రతిఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు .జిల్లాలో బాల్య వివాహాలు ఏ స్థాయిలోనైన నిలుపదల చేయుటకు బాల్య వివాహ నిషేధ అధికారులకు పూర్తి అధికారాలు ఉన్నాయని, అదేవిధంగా బాల్య వివాహాలు నిలుపదల సమయంలో అధికారులకు ఎవరైనా భంగం కలిగిస్తే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని తెలియచేసారు. బాల్య వివాహాలు జరగకుండా ఐసిడిఎస్ బాలల పరిరక్షణ విభాగం, మహిళా సంరక్షణ కార్యదర్శి లు కలిసికట్టుగా అన్నమయ్య జిల్లాని బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చి దిద్దాలని కోరారు. జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు జిల్లాలో లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్ల మీద కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారి చేసారు. అదేవిధాగంగా ప్రతి 3 నెలలకు ఒక్కసారి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని పి సి పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని సూచించారు. అలాగే అన్నమయ్య జిల్లాలో ప్రతి 1000 మంది అబ్బాయలకు 943 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారని ఈ నిష్పత్తిని సమం చేయాలనీ బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలను గ్రామ స్థాయిలలో అవగాహనా కార్యక్రమాలువిరివిగా చేపట్టి బాలిక నిష్పత్తిని పెంచుటకు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు ప్రతిజ్ఞ చెయ్యాలని తెలియచేసారు. జిల్లాలో బాల్య విహాహాలు నిలిపేటప్పుడు ఎలాంటి అవాంతరాలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ సాధికారత అధికారి రమాదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవం లో బాగంగా కిషోర బాలికలను అంగన్వాడీ సెంటర్ పరిధిలో గుర్తించి వారికి వారి కుటుంబ సభ్యులకి బాల్య వివాహాల పట్ల , బాలిక విద్య ప్రముఖ్యతను తెలియచేయాలని కోరారు. బాల్యవివాహాలు నిలుపుదల చేయుటలో కృషి చేసిన వారిని గుర్తించి అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్బంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు , మహిళా సంరక్షణ కార్యదర్శులు, శిశు గృహ సిబ్బంది, ఓ ఎస్ సీ సిబ్బంది , జిల్లా అదనపు విద్యాధికారి, అంతర్జాతీయ్యదికారి ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచెయ్యడం జరిగింది.

# కన్నుల పండుగగా సాగిన లక్ష కుంకుమార్చన



రాజంపేట.అక్టోబర్. 11(తరణం ప్రతినిధి) తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణం మన్నూరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి దేవస్థానములో శుక్రవారం జరిగిన లక్ష కుంకుమార్చన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన మహిళా భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు కొ్రపాటి నవీన్ కుమార్ స్వామి లలితా సహస్రనామాలను లయబద్ధంగా వినిపిస్తూ ఉండగా మహిళలు భక్తి పరవశంతో అమ్మవారికి కుంకుమార్చన గావించారు. ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ లక్ష కుంకుమార్చన కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను భక్తులకు తెలియజేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మ తల్లి సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం బొమ్మ రామ సుబ్బమ్మ, ఎన్. శివకుమారి బృందాలచే జరిగిన లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న అందరూ భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు ఆలయ కమిటీ అధ్యక్షులు నక్కా సాయి ప్రసాద్, కార్యదర్శి పోతుల సుధాకర్, అర్చకులు కొ్రపాటి రవి మోహన్ స్వామిలు కుంకుమార్చన కార్యక్రమానికి విచ్చేసిన మహిళా భక్తులకు ఎల్లమ్మ తల్లి శేష వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, కృష్ణ యాదవ్, నాగా వేణుగోపాల్ రెడ్డి, వరదయ్యగారి పల్లెకు చెందిన గోశాల నిర్వహకులు నరసారెడ్డి, భక్తవత్సల రెడ్డి, నరసింహులు, మల్లెల హైమావతి, నాగా సుభాషిణి, సురేఖ, రుక్మిణమ్మ, సదా, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ ఆలయ చైర్మన్ గంపల గంగరాజుకు ఇవ్వాలి

## - బొమ్మనపల్లి లక్ష్మన్న డిమాండ్




మదనపల్లి అక్టోబర్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ శక్తిక్షేత్రంగా విరా జిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని బిసి వర్గానికి చెందిన గంపల గంగరాజు కే కేటాయించాలని అంబేద్కర్ సంఘం నిమ్మనపల్లె మండల అధ్యక్షులు బొమ్మనపల్లి లక్ష్మన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎస్సి,ఎస్టి, బిసి,మైనారిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచిందని అన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని పేర్కొన్నారు. గంపల గంగరాజు 20 సంవత్సరాలకుపైగా బోయకొండకు తనవంతు సేవలు అందిస్తూ, ప్రత్యక్షంగా పరోక్షంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారని కావున బోయకొండ దేవస్థానం చైర్మనుగా ప్రభుత్వం ఆయనకు అవకాశం కల్పించాలని అంబేద్కర్ సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రయ్య,సహదేవ, గంగులప్ప, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పార్ధసారథిని సత్కరించిన ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్

అమరావతి అక్టోబర్ 11 తరణం ప్రతినిధి:రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని స్మాల్ దినపత్రికలు,పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలే కాకుండా ఇంకా ఏ విధంగా మేలు చేయాలనే విషయాలపై ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అసోసియేషన్ ప్రతినిధులు సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రెటరేట్ లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్ మెంట్ సదుపాయం కల్పించాలని, తెలంగాణలో మాదిరిగా వార,పక్ష,మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్



పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.మంత్రి పార్ధసారధిని,డైరెక్టర్ హిమాంస శుక్లా ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్,నందిగం కోటేశ్వరరావు,కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ ను జీవితాంతం గుర్తుంచుకుంటాం

## -"ఏపీ దర్శన్" కు వెళ్లి వచ్చిన విద్యార్థులు






కడప, ఆక్టోబర్ 11 (తరణం బ్యూరో)విజ్ఞానంతో కూడిన విహారయత్రకు పంపించి మాలో నూతన ఉత్సాహాన్ని కలిగించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాం అని ఈ విజ్ఞాన విహారయాత్ర మా జీవితంలో ప్రత్యేకమని .. ఇందుకు కారణమైన జిల్లా కలెక్టర్ ను జీవితాంతం గుర్తుంచుకుంటామని "ఏపీ దర్శన్" (విజ్ఞాన విహారయాత్ర)కు వెళ్లి వచ్చిన విద్యార్థులు ముక్తకంఠంతో అన్నారు.స్వర్ణాంధ్ర 2047 "ఏపీ దర్శన్" (విజ్ఞాన విహారయాత్ర) వారం రోజుల పాటు రాష్టంలోని వివిధ ప్రదేశాలను కడప నుండి అరకు వరకు సంతోషంగా సందర్శించి 500 మంది పదో తరగతి విద్యార్థులు శుక్రవారం కడపకు చేరుకున్నారు. వీరిని జిల్లా విద్యా శాఖాధికారులు,ఉపాధ్యాయులు విద్యార్యులను రిసీవ్ చేసుకుని వారి వారి తల్లిదండ్రుల ద్వారా వారి స్వస్థలాలకు పంపారు ."ఏపీ దర్శన్" పేరుతో జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 500 మంది విద్యార్థులను.. ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేది వరకు శ్రీకాళహస్తి, శ్రీహరికోట, పులికాట్ సరస్సు, కొండవీడు కోట, అమరావతి బౌద్ధ క్షేత్రాలు, విజయవాడ, అన్నవరం, సింహాచలం, విశాఖపట్నం, కాకినాడ ,బొర్రగుహలు, పోలవరం, అరకు లోయ ..ప్రాంతాలకు విజ్ఞాన విహార యాత్రకు జిల్లా కలెక్టర్ పంపారు .

# వైభవంగా మహార్నవమి గుండ ప్రవేశం

## 9వ రోజు మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు
## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండంలో నడిచి భక్తులు



రాజంపేట.అక్టోబర్. 11(తరణం ప్రతినిధి) రాజంపేట దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి శాల ఆలయం ఎదుట మహార్నవమి గుండ ప్రవేశ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి యువతి యువకులు మధ్య వయసుల వారు హాజరై పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి తడి బట్టలతో అగ్నిగుండంలో నడిచి వెళ్లి వారి వారి మొక్కులను తీర్చుకున్నారు. ముఖ్యంగా యువతీ



యువకులు పోటాపోటీగా భక్తిశ్రద్ధలతో అగ్నిగుండంలో నడిచి వెళ్లారు. తొమ్మిదవ రోజు శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అంతకు ముందుగా ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు మంగళహారతులు నిర్వహించారు. శుక్రవారం కావడంతో ఆలయానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుండ ప్రవేశమునకు భవిష్యత్తు ఆంజనేయులు వాసవాంబ దేవి అండ్ సన్స్ వారు వంట చెరుకును వితరణగా అందజేశారు. గుండప్రవేశానికి ఆలయానికి హాజరైన భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రాజంపేట పట్టణంలోని ఎగువ గడ్డ వీధిలో వెలసి ఉన్న శ్రీ వీర చౌడేశ్వరి దేవి ఆలయంలో చౌడేశ్వరీ దేవి అమ్మవారు శుక్రవారం 9వ రోజు భక్తులకు మీనాక్షి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి చుట్టూ ప్రదర్శనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు నాలే కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు







రాయచోటి అక్టోబర్ 11 (తరణం బ్యూరో)దుర్గామాత మహిషాసురుని సంహరించి... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా... రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజించి... పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరికి ధనం, ధ్యానం, ధైర్యం, అభయం, విజయం, ఆరోగ్యం, విద్య, సంతానం, సౌభాగ్యంతోపాటు ఆయుః రారోగ్యాలను కలుగజేయాలని... అన్ని రంగాలలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

# భక్తి శ్రద్ధలతో చండీ హోమం

వేంపల్లె,అక్టోబర్ 11( తరణం విలేకరి)వేంపల్లెలోని 119 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించే దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గాష్టమి పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఉదయం ఆలయంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రాలతో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన,నైవేద్యం,మంత్రపుష్పం, మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. అనంతరం అమ్మవారిని గజామాల,తోమాలలతో అలంకరించి అమ్మవారి ఎదుట ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి శిష్యులు వినోద్ శర్మ, కౌశిక్ శర్మ,నందకిషోర్ శర్మ, పరమేష్ శర్మ,విమల్ శర్మ నేతృత్వంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర దంపతులతో చండీహోమం నిర్వహించామని తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తు మణిద్వీప వర్ణన దృశ్య రూపం ఏర్పాటు చేశారని తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వినియోగం జరిగిందన్నారు.ఈ



కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం ,అవోపా, ఆర్యవైశ్యమహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కొడుకు చేతిలో తల్లి హతం

నెల్లూరు అక్టోబర్ 11(తరణం బ్యూరో )చిల్లకూరు మండలంలోని కమ్మవారిపాళెంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది.నవ మాసాలు మోసి జన్మనిచ్చిన కన్న తల్లినే కుమారుడు కడతేర్చాడు.ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.చిల్లకూరు మండలంలోని కమ్మవారిపాళెం గ్రామంలో నక్కా సుశీలమ్మను కన్న కొడుకైన మనోజ్ అనే 22 ఏళ్ళ యువకుడు కర్రతో బలంగా కొట్టడంతో ఆమె మృతి చెందింది. గురువారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో కుమారుడు మనోజ్ ను తల్లి సుశీలమ్మ మందలించడంతో విచక్షణ కోల్పోయిన ఆ యువకుడు కర్రతో తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుశీలమ్మ మృతి చెందింది. ఈ మేరకు చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.